## జిల్లా వ్యాప్తంగా స్కూల్, కాలేజీ వాహనాల తనిఖీ

బాపట్ల, జూన్17, ప్రభాతవార్త, ప్రతినిధి: విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్నీ సహించబోమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్లపై బుధవారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల వాహనాలను పరిశీలించిన పోలీసులు, భద్రతా ప్రమాణాల అమలుపై యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల రవాణాలో నిరక్ష ్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనానికి అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని, కాలం చెల్లిన వాహనాలను వినియోగిస్తే యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తనిఖీల సందర్భంగా వాహనాల ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారు. అలాగే అత్యవసర నిష్క్రమణ ద్వారాలు, అగ్నిమాపక పరికరాలు, ప్రధాన ద్వారాలు, కిటికీల భద్రతా రాడ్లు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతా నిబంధనల ఉల్లంఘన లేదా నిరక్ష ్యం కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా డయల్112, జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నంబర్ 8333813228కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి తనిఖీలు భవిష్యత్తులోనూ నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.



## నమ్మకం ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

బాపట్ల, జూన్17, ప్రభాతవార్త, ప్రతినిధి: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 19వ తేదీ శుక్రవారం జిల్లా కేంద్రంలోని తూర్పు సత్రం వద్ద నిర్వహించనున్న నమ్మకం కార్యక్రమ ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం తూర్పు సత్రం వద్ద వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి, ఎమ్మెల్సీలు, ఎంపీ, శాసనసభ్యులు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి ఫలితాలను వివరించేందుకు ఈ కార్యక్రమం అత్యంత కీలకమన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కార్యక్రమ నిర్వహణ ఉండాలన్నారు.



**సౌకర్యాల్లో నిరక్ష ్యం వహిస్తే సహించేది లేదు!**

సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా అన్ని మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. వేదిక నిర్మాణం, బ్యారికేడింగ్ పటిష్టంగా ఉండాలి. పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షి ంచాలన్నారు. మున్సిపల్ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సభకు ముందు, ఆ తర్వాత ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీటి సరఫరా నిరంతరాయంగా సాగాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఆర్డీఓ హరి కుమార్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, సివిల్ సప్లైస్ డీఎం శ్రీలక్షి ్మ, ఆర్టీసీ ఆర్ఎం విమల, సీపీఓ ఏ.ఎస్. రాజు, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, డీపీఓ ఎల్. ప్రభాకర్ రావు, డీఆర్డీఏ, మెప్మా పీడీలు బి. సింగయ్య, ఆనంద్ సత్యపాల్, మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని, తహశీల్దార్ షేక్ సలీమాతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 19న రెండేళ్ల పాలన నమ్మకం వేడుకలు

బాపట్ల, జూన్17, ప్రభాతవార్త, ప్రతినిధి: ఈనెల 19వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రెండేళ్ల పాలన నమ్మకం కార్యక్రమాన్ని అధికారులు అందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ శాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన రెండేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందన్నారు. ఈ విజయాల స్ఫూర్తితో మరింత ముందుకు సాగేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల లబ్ధిదారుల జీవితాల్లో వచ్చిన మార్పులను ఈ వేడుకల్లో పునరావలోకనం చేసుకుంటామన్నారు. వేడుకల ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో 10 ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి, పథకాల సమాచారంతో కూడిన ప్రదర్శనలు ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పెంచిన పింఛన్ల పంపిణీ, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో, స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి తదితర పథకాల లబ్ధిదారులతో ముఖాముఖి, అభినందన సభలు, అతిథుల ప్రసంగాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఓవరాల్ ఇన్‌ఛార్జ్‌గా జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారు. అతిథుల ఆహ్వానం, ప్రోటోకాల్, ఇతర ఏర్పాట్లను ఆర్డీఓ పర్యవేక్షి ంచాలన్నారు.



## బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల వద్ద విద్యార్థుల ఆందోళన

### యాజమాన్యంతో చర్చలకు రెండు రోజుల గడువు

బాపట్ల, జూన్17, ప్రభాతవార్త, ప్రతినిధి: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో తరగతుల సమయ మార్పును వ్యతిరేకిస్తూ విద్యార్థులు బుధవారం ఆందోళన చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు కొత్తగా అమలు చేయనున్న సమయాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తరగతులు నిర్వహించే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు కళాశాల ప్రధాన గేటు బుధవారం వద్ద ధర్నా నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. నినాదాలతో కళాశాల పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు విద్యార్థుల ఆందోళనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆందోళన సందర్భంగా బాపట్ల సీఐ విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులతో మాట్లాడి సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థి ప్రతినిధులు కళాశాల యాజమాన్యంతో సమావేశమయ్యారు. అయితే పాత సమయాలనే కొనసాగించాలని విద్యార్థులు పట్టుబట్టగా, విషయాన్ని పరిశీలించేందుకు రెండు రోజుల సమయం కావాలని యాజమాన్యం కోరినట్లు సమాచారం. కొత్త టైమింగ్స్ వల్ల విద్యార్థి క్లబ్బులు, సీసీఏ, ఎన్‌సీసీ, ఐఎన్‌సీ వంటి సహపాఠ్య కార్యకలాపాలకు సమయం సరిపోవడం లేదని విద్యార్థులు తెలిపారు. అలాగే హాస్టళ్లలో నివసించే విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజన ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తోందని ఆరోపించారు.



ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు టి. కృష్ణమోహన్, కే. శరత్ మాట్లాడుతూ, అనేక సంవత్సరాలుగా అమలులో ఉన్న సమయాలను అకస్మాత్తుగా మార్చడం విద్యార్థులకు ఇబ్బందికరమని అన్నారు. ప్రవేశాల సమయంలో ఒక విధంగా చెప్పి, ఇప్పుడు సమయాలను మార్చడం సరికాదన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థి కమిటీతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా, యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించిందని విమర్శించారు. విద్యార్థులు గత పది రోజులుగా సమస్యను ప్రస్తావిస్తున్నప్పటికీ స్పందించకుండా బెదిరింపు ధోరణి అవలంబించడం మంచిది కాదన్నారు. ప్రిన్సిపాల్ విద్యార్థులతో అనుచితంగా మాట్లాడుతున్నారంటూ వచ్చిన ఫిర్యాదులపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వారి ఆందోళనకు పూర్తి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. సమస్య పరిష్కారానికి జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకోవాలని కోరారు.

## ప్యార్లీలో క్రికెట్ టోర్నమెంట్

కర్లపాలెం, జూన్17, ప్రభాతవార్త,

కర్లపాలెం మండల పరిధిలోని ప్యార్లీ గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. టోర్నమెంట్‌లో పెద్దపులుగువారిపాలెం జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో పోటీపడిన ప్యార్లీ మల్లెలవారిపాలెం జట్టు రన్నర్ ప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ ముఖ్య అతిథిగా హాజరై విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు మరియు బహుమతులు అందజేశారు.



## అవసరార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: అవసరార్థులను ఆదుకోవడం మానవ ధర్మమని ఎస్పి తుమాటి ఆనందబాబు అన్నారు. నిడుబ్రోలు జాబ్ బ్రదర్ ఆశ్రమంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని మహిళలకు వీల్ చైర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పేదలను, అనాథలను, వృద్ధులను, మానసిక వికలాంగులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గోతాలస్వామి ఆశ్రమంలో ఎంతో మంది వివిధ రకాల అవసరార్థులు ఉన్నారన్నారు. ఇక్కడి పరిస్థితులు తెలుసుకొన్న తర్వాత తాను కూడా స్పందించానని చెప్పారు. అవసరార్థులకు సేవ చేయడమే మానవ జన్మకు సార్థకమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు అభిలాష్ తుమాటి, మంచాల నరేంద్ర, మంద్రు ప్రకాష్, ఫాస్టర్ గాబ్రియల్(రవి) బృందం పాల్గొన్నారు.



## దాతల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: దాతల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో దాతల సహకారం, సంగం డెయిరీ సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ప్రారంభించారు. గ్రామానికి చెందిన మారుపూడి రాఘవేంద్రరావు, ప్రత్యూష ఇచ్చిన రూ.5లక్షలు, సంగం డెయిరీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.3.52లక్షలతో ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి ప్రజా ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ నిరంతరం నీటి నాణ్యతను పరీక్షించి అత్యుత్తమమైన ఆరోగ్యకరమైన త్రాగునీటి అందించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకటేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, డైరెక్టర్ దేవురెడ్డి వెంకట సుబ్బయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, పంచాయితీ మాజీ సర్పంచి ఘంటా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## జగన్‌తో నాగ మోహన్‌కృష్ణ భేటీ

రేపల్లె, జూన్ 17, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో తాడేపల్లి వైకాపా కేంద్ర కార్యాలయంలో బుధవారం వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణ సమావేశమయ్యారు. రేపల్లె నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. పార్టీ పరంగా వ్యవహరిస్తున్న తీరుతెన్నుల గురించి తెలియజేశారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పారదర్శకంగా సమర్థవంతంగా జరిగేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే విధంగా చర్యలు తీసుకున్నామని పీటా నాగ మోహన్‌కృష్ణ చెప్పారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసినట్లు జగన్మోహన్‌రెడ్డికి తెలియజేశారు. రేపల్లె పురపాలక సంఘంలో 28 వార్డుల పర్యవేక్షణా బాధ్యతలను వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఓబేదు, పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమటా బాలాజీలకు అప్పగించినట్లు నాగ మోహన్‌కృష్ణ చెప్పారు.



## నేడు భట్టిప్రోలులో యోగాంధ్ర

రేపల్లె, జూన్ 17, ప్రభాతవార్త: వేమూరు నియోజకవర్గంలోని భట్టి ప్రోలు బౌద్ధస్థూపం ప్రాంగణంలో గురువారం ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న యోగాంధ్ర ఏర్పాట్లను బుధవారం రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి పరిశీలించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పాల్గొనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. ఏర్పాట్లను సౌకర్యవంతంగా పూర్తిచేయాల్సిన బాధ్యత భట్టి ప్రోలు మండల అధికారులపై ఉందని ఆర్డీవో శ్రీదేవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.నాగరాజు, ఎంపిడివో ఎస్.వెంకటరమణ, డిప్యూటీ ఎంపిడివో విజయబాబు, ఎ.శ్రీనివాసరావు, పి.కాళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే ఆనందబాబు

రేపల్లె, జూన్ 17, ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స పొందేందుకు అర్హులు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చెప్పారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో భట్టి ప్రోలు మండలంలోని సూరేపల్లి పంచాయతీ శివారు తాతావారిపాలెంకు చెందిన పడమట కోటేశ్వరరావుకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షల 1460 ఎల్ఓసి మంజూరు చేశారు. ఎల్ఓసి పత్రాన్ని బాధితుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆనందబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధితో ఎందరో ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం అభినందనీయమన్నారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని నక్కా ఆనందబాబు వివరించారు.

## సముద్రంలో మత్స్యసంపద వేట ప్రాణాలతో చెలగాటం

నిజాంపట్నం, జూన్ 17, ప్రభాతవార్తః మత్స్యకారులు తమ ప్రాణాలతో చెలగాటమాడుతూ సముద్రంలో మత్స్యసంపద వేట చేస్తారని మంత్రి సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నం హార్బర్‌లో 60 రోజుల వేట విరామం అనంతరం సముద్రంలో మత్స్యసంపద వేటకు బయలుదేరిన బోట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరి కాయలు కొట్టి , జెండా ఊపి బోట్లను సముద్రంలోకి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. టెడ్ పరికరాలను మత్స్యకారులు సది ్వనియోగం చేసుకోవాలని మంత్రి సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం హార్బర్‌లో మత్స్యకారులకు టెడ్ పరికరాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి మెకనైజ్‌డ్ బోటులో తప్పక టెడ్ పరికరం ఉండాలనే ఉద్దేశ్యంతో 100 శాతం గ్రాంట్‌తో అందిస్తున్నదన్నారు. 120 టెడ్ పరికరాలను పిఎంఎంఎస్‌వై పథకం క్రింద అందజేశారు. ఈ కార్యక్రమాలలో మోపిదేవి హరనాధ్, నాగరాజు, మత్స్యశాఖ అధికారులు శ్రీనివాసనాయక్, గాలిదేవుడు, సైదా, కూటమి నాయకులు, కార్యకర్తలు, మత్స్యకారులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపట్నం, జూన్ 17, ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వరూపరాణి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపాలెం శివారు శారదానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్నారుల సంక్షేమం కోసం పౌష్టికాహారం అందిస్తున్నదన్నారు. చిన్నారులకు రెండు సంవత్సరాలు నిండే వరకు మెదడు అభివృద్ధి 80 శాతం ఉంటుందనా ్నరు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్య అందిస్తామన్నారు. ఐవిఆర్ఎస్ ఫోన్‌కాల్స్‌పై అవగాహన కల్పించారు. 5 సంవత్సరాలు నిండిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి సమీపంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతికుమారి, వీరలక్ష్మి, శారద, కల్యాణి, వెంకటరమణ, ఆశావర్కర్ భాగ్యలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పంచాయతీ రాజ్ ఎస్ఈగా సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

బాపట్ల, జూన్17, ప్రభాతవార్త, ప్రతినిధి: బాపట్ల జిల్లా నూతన పంచాయతీ రాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)గా జి.వి.సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ను మర్యాదపూర్వకంగా కలుసుకుని, పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పి ఆర్ ఎస్ఈగా విధులు నిర్వహించిన రాజన్ బాబు ఉద్యోగోన్నతి (ప్రమోషన్)పై బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరు నుంచి బదిలీపై వచ్చిన సత్యనారాయణ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ సత్యనారాయణను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.



## విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత గురువులదే

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి, సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత గురువులపై ఉందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. ఇటీవల ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పట్టణ, నగర, మెట్రోపాలిటన్ సిటీల్లో విద్యార్థులకు లభించే అవకాశాలను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా అందించేందుకు వివేకా విద్యా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వివేకా విద్యా సంస్థలో ఐఐటి అడ్వాన్స్‌డ్ కోచింగ్ ఇప్పించి గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయస్థాయిలో పోటీపడగలరని వివేకా విద్యాసంస్థలు నిరూపించాయన్నారు. ఉప్పల సుకుమార్ గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వివేకా విద్యాసంస్థను స్థాపించారన్నారు. మాజీ మంత్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి పేరు, వివేకా అనే భావనను కలిపి ప్రారంభమైన ఈ విద్యాసంస్థ 11సంవత్సరాలుగా ఎంతో విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వివేకా చక్కటి మార్గదర్శకత్వంతో ముందుకు సాగుతుందన్నారు. కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్నా, ఆర్థిక ఇబ్బందులు ఎలా ఉన్నా, ఏ విద్యార్థి చదువు మధ్యలో ఆగకూడదని సూచించారు. చదువు విషయంలో ఎవరికైనా సహాయం అవసరం అయితే సుకుమార్‌ను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. వివేకా విద్యాసంస్థల ఛైర్మన్ ఉప్పల సకుమార్‌తో పాటు అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్, పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా, ఎద్దు రత్నరాజు, జంగా రాజేష్, విద్యాసంస్థల ఇన్‌చార్జి సుబ్బారావు తదితరులున్నారు.



## చురుగ్గా సాగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ నియోజకవర్గంలో చురుగ్గా సాగుతుంది. ఈ నెల 15వ తేదీ నుంచి ఓటర్ల జాబితా ఇంటింటి సర్వే నిర్వహిస్తుంది. మొదటి రెండు రోజులు మందకొడిగా సాగినా బుధవారం నుంచి ఈ ప్రక్రియ వేగవంతం అయింది. బిఎల్వోలు కొంత మంది తమ విధుల్లో అలసత్వం వహిస్తున్నట్లు కొంత మంది రాజకీయ నాయకులు అధికారులకు ఫిర్యాదు చేశారు. బిఎల్వోలు కొంత మందిలో సరైన అవగాహన లేకపోవడం కూడా మందకొడిగా సాగేందుకు కారణమై ఉండవచ్చని కొంత మంది నాయకులు చెప్తున్నారు. కొంత మంది బిఎల్వోలు కావాలనే ఈ ప్రక్రియ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు కొంత మంది నాయకులు అధికారులకు ఇటీవల జరిగిన రాజకీయ నాయకుల సమావేశంలో స్పష్టం చేశారు. అధికారులు కూడా ఈ ప్రక్రియ మీద అవగాహన లేని బిఎల్వోలకు త్వరలో శిక్షణా తరగతులు అవసరమైతే నిర్వహిస్తామని చెప్పారు. అయితే గుంటూరు పట్టణంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో కొంత మంది బిఎల్వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విషయాన్ని పూర్తిగా పక్కాగ ఆధారాలతో సేకరించి కార్పోరేషన్ కమిషనర్ మయూర్ అశోక్ నలుగురు బిఎల్వోలను సస్పెండ్ చేయడంతో జిల్లా మొత్తం బిఎల్వోలు అటెన్షన్ అయినట్లు తెలిసింది. బిఎల్వో భాగ్యలక్ష్మి, బిఎల్యే దేవరకొండ గోపి పాల్గొని ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేస్తున్నారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయండి

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బూత్, వార్డు , గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దక్కుమళ్ళ రవి సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై ఆరా తీసినట్లు తెలిసింది. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సజ్జల కోరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. సజ్జలను కలిసినవారిలో వైకాపా కార్యకర్తలు షేక్ వలి, అన్నవరపు శ్యామల, వసుమల్లి సరళ తదితరులున్నారు.



## 21న దళిత క్రైస్తవుల ఆత్మరక్షణ సభ

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: ఈ నెల 21వ తేదీ ఆదివారం సాయంత్రం 5గంటలకు రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో దళిత క్రైస్తవ ఆత్మరక్షణ సభ, ఛలో పొన్నూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మాజీ కేంద్ర మంత్రి జెడీ శీలం ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. విశిష్ట అతిథిగా తిరువూరు ఎమ్మెల్యే కొలికలపూడి శ్రీనివాసరావు, గౌరవ అతిథులుగా మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ఏపీ మాలల సంక్షేమ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ కోట్ల గంగాధ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ తుమాటి రాజారావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. ఛలో పొన్నూరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున దళిత క్రైస్తవులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు మగ్బుల్‌బేగ్, ఎద్దు రత్నరాజు, జంగా రాజేష్, షేక్ యాసిన్‌బాబా, చిల్కా విజయ్, పిఎల్ శ్రీనివాస్ తదితరులున్నారు.



## ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ఓటర్లు చురుగ్గా పాల్గొనాలి

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ఓటర్లు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా పట్ణ పార్టీ అధ్యక్షుడు షేక్ నాజర్ పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని 15వ వార్డు, 220బూత్‌లో బిఎల్వోలతో పాటు బిఎల్యేలు కూడా ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా నాజర్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్న ఓటర్లు ఆ ఫారాలపై పూర్తి వివరాలను నమోదు చేసి తిరిగి బిఎల్వోలకు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మీ ఓటును సరిసూచుకోవాలన్నారు. 2002ఓట్ల జాబితాలో 2024ఓటర్ల జాబితాను లింక్ చేసి సరిచూసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా తయారు చేసేందుకు ఎన్నికల కమిషన్ ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోతో పాటు బూత్‌లెవల్ ఏజంట్లు కోటయ్య, ఆర్.కిషోర్, నారాయణ పాల్గొన్నారు.



## రైతుల ప్రయోజనమే సంగం డెయిరీ ధ్యేయం

### - ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, జూన్ 17, ప్రభాతవార్త: రైతుల ప్రయోజనమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో పాల సొసైటీకి పాలు పోసిన రైతులకు బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరే ంద్రకుమార్ మాట్లాడుతూ వ్యాపారం తాలూకు వచ్చిన లాభంలో వందకి ఏడు రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందన్నారు. చింతలపూడి మిల్క్ సొసైటీ నుంచి 2025-26ఆర్థిక సంవత్సరానికి మొత్తం 104మంది రైతుల నుండి 1,39,906లీటర్ల పాల సేకరణ చేయడం జరిగిందన్నారు. రైతులకు పేమెంట్ రూపంలో రూ.90,94,151చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా పశువులకు కృత్రిమ వీర్యదానం ద్వారా అత్యధిక శాతం పడ్డదూడలు జన్మించేందుకు అవసరమైన సెక్స్ స్టార్టెడ్ సెమన్ అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, గంటా ప్రసాద్, వెంకటరత్నం, రైతులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.



## పాత ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

తెనాలి జూన్ 17(ప్రభాతవార్త): పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో, బుధవారం స్థానిక మలేరియా, ఫైలేరియా విభాగాల సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సంగం జాగర్లమూడి ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ గండు హిమబిందు నిర్వహించారు .ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారిణి డాక్టర్ గండు హిమబిందు మాట్లాడుతూ, ప్రతినెలా మూడవ బుధవారం ఫైలేరియా క్లినిక్ జరుగుతుందని ,కనుక వారితో పాటు ఆయుర్వేద శిబిరం కూడా ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు అందజేయడం జరుగుతుందని, ఫైలేరియా పేషంట్ల తో పాటు ఇతర అన్ని జబ్బులకు కూడా మందులు అందుబాటులో ఉన్నందున వైద్య శిబిరము ద్వారా అవసరమైన పేషెంట్లకు తగు ఆయుర్వేదిక్ మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .ప్రజలు ప్రతినెలా మూడవ బుధవారం పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో జరిగే ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైలేరియా పేషెంట్లకు వారు చేయవలసిన చిన్న చిన్న వ్యాయామాలను లేప్రా సొసైటీ సూపర్వైజర్ రమణ తెలియజేశారు.

## గుడివాడ అమర్నాథ్ మహిళలకు క్షమాపణ చెప్పాలి:తెలుగు మహిళల డిమాండ్

తెనాలి జూన్17(ప్రభాతవార్త): వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తక్షణమే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని తెనాలి నియోజకవర్గం తెలుగు మహిళలు డిమాండ్ చేశారు.రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నేత గుడివాడ అమర్నాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను



ఖండిస్తూ బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ మహిళా నేతలు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి పరుచూరి రమ్య మాట్లాడుతూ, అస్సలు వైసీపీ లో మహిళలకు ఏ మాత్రం విలువ ఇవ్వరు అనేది ఈరోజు గుడివాడ అమర్నాథ్ విషయంలో తెలిసిపోయింది అని తక్షణమే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్ర మహిళలు అమర్నాద్ ను బయట తిరగనివ్వరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కిలారి అనిత,దేవినేని రమాదేవి,యనమల అనిత,గుమ్మడి భావన, దివి అనిత,కామేశ్వరి,వాసిరెడ్డి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి వైకుంఠ మహాప్రస్థానాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

### రూ.3.25 కోట్ల వ్యయంతో హిందూ శ్మశాన వాటిక ఆధునీకరణ

మంగళగిరి, జూన్ 17, ప్రభాతవార్త పాత మంగళగిరి బిట్రావారి వీధి, దింపుడు కళ్లం వద్ద ఆధునిక సదుపాయాలతో నిర్మించిన మంగళగిరి వైకుంఠ మహాప్రస్థానాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరి వైకుంఠ మహాప్రస్థానాన్ని ఆధునీకరించారు. మొత్తం 2.90 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మించారు. ఇందులో 1.90 ఎకరాలు హిందూ శ్మశానవాటిక కాగా.. మరో ఎకరం క్రైస్తవుల సమాధుల కోసం కేటాయించారు. హిందూ వైకుంఠ మహాప్రస్థానాన్ని ఫీనిక్స్ ఫౌండేషన్ రూ.3.25




కోట్ల సీఎస్ఆర్ నిధుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేశారు. దీంతో పాటు మంత్రి లోకేష్ సొంత నిధులను కూడా వెచ్చించారు. ఈ సంధర్భంగా ఫీనిక్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ లీడర్షిప్ చుక్కపల్లి సురేష్, చుక్కపల్లి రమేష్ లను మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ ప్రాజెక్ట్ లో భాగంగా నాలుగు ఆధునిక దహన వేదికలు(ఉడ్ ఫైర్స్), వాటి ఎదురుగా నాలుగు నిరీక్షణ మందిరాలు, అంత్యక్రియలకు హాజరయ్యే బంధువుల సౌకర్యార్థం ఒకేసారి 60 మంది కూర్చోవడానికి వీలుగా భోజనశాల నిర్మించారు. భోజనశాల పక్కనే కార్యాలయంతో పాటు అస్థికలు భద్రపరిచే గది నిర్మించారు. పిండ ప్రదానాల కోసం రెండు ప్రత్యేక ఆచార గదులు, స్టోర్ రూమ్, క్షౌరశాల ఏర్పాటుచేశారు. పురుషులు, మహిళలకు రెండు వేర్వేరు మరుగుదొడ్లు, దహన సంస్కారాలకు కలప నిల్వ చేసేందుకు ప్రత్యేక షెడ్, రెండు మార్చురీ బాక్స్ లు, విద్యుత్ అంతరాయం లేకుండా 15 కేవీఏ సామర్థం గల జనరేటర్ ఏర్పాటుచేశారు. ఆవరణలో సుందరీకరణ పనులు, శిల్పాలు, సోలార్ వీధి దీపాలు, కార్యాలయ, భోజనశాల ఫర్నీచర్, నిరీక్షణ మందిరాల కోసం 50 కుర్చీలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, ఆకురాతి నాగేంద్రం, తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువుల పంపిణీపై అవగాహనా

కాకుమాను జూన్ 17 (ప్రభాతవార్త): రైతు సేవ కేంద్రం లో వి ఏ ఏ లు, వి ఆర్ ఓ లు, మహిళా పోలీసులకి (ఏ పి ఏ ఐ యం ఎస్) యాప్ ద్వారానే రైతులకి ఎరువుల పంపిణీ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి వి సుధాకర్ బుధవారం తెలిపారు.(ఏ పి ఏ ఐ యం ఎస్)2.వీ ద్వారా మాత్రమే యూరియా మరియు డి ఏ పి పంపిణీ చేయటం జరుతుంది అని మండల వ్యవసాయ అధికారి తెలిపినారు. ప్రతి రైతు కూడా తమ యొక్క ఆధార్ కార్డు పాస్ పుస్తకం తీసుకొని తమ దగ్గరలో ఉన్న




ఎరువుల షాపుల వద్దకు వెళ్లి మీకు కావలసిన ఎరువులను యాప్ ద్వారానే తీసుకోవాలని తాసిల్దార్ బి.వెంకస్వామి సూచించారు. మండల టాస్క్ ఫోర్స్ కమిటీ అయినటువంటి ఎమ్మార్వో , ఎంపీడీవో , ఎస్ఐ మరియు మండల వ్యవసాయ అధికారి లు కలసి మనగ్రోమోర్ సెంటర్ ను తనిఖీ చేసినారు. రిజిస్టర్స్ మరియు స్టాక్ రిపోర్ట్ ను వెరిఫై చేసినారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఫర్టిలైజర్ డీలర్స్, రైతులు ,తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన పాలన అందిస్తున్నాం..

### కూటమి పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, జూన్ 17, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందించామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండలం, తిక్కిరెడ్డిపాలెం గ్రామం, శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మండపంలో రెండేళ్ల నమ్మకం..అభివృద్ధి.. సంక్షేమం..నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభ బుధవారం నిర్వహించారు. ప్రారంభంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ..గడిచిన రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి



చేరాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో సాగుతున్నాయని వివరించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఒకవైపు సంపద పెంచుతూనే, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకువెళ్తున్నామని చెప్పారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామజిక పెన్షన్ల పెంపుదల, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు, తల్లికి వందనం పథకం కింద చదువుకొనే ప్రతి పిల్లవానికి ఏడాదికి రూ.15 వేలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, దివ్యాంగులందరికీ ఉచిత బస్ సౌకర్యం, ఆటో డ్రైవర్ సేవలో పథకం కింద ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15వేలు, దీపం 2.0 పథకం కింద అర్హులైన కుటుంబాలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వ అందిస్తుందని తెలియజేశారు. నియోజకవర్గంలో గడిచిన రెండేళ్ల కాలంలో రూ.1468 కోట్ల అభివృద్ధి పనులు జరిగిందన్నారు. 1303 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహ సముదాయంలో అర్హులకు గృహాలు ఇవ్వడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెడుతున్నాయని వెల్లడించారు. ఐదు మండలాల టిడిపి అధ్యక్షులు గింజపల్లి శివరాం ప్రసాద్, మర్రి సాంబశివరావు, మామిడిపల్లి రామ్ గోపాల్, రాంబాబు, లీలా మల్లికార్జునరావు, మీడియా కోఆర్డినేటర్ గింజపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి శ్రీనివాసరావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిశెట్టి నాగరాజు, వట్టిచెరుకూరు మండల మాజీ అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరావు, నక్కల అగస్టీన్, పెంటారెడ్డి, ఐదు మండలాల ఎంపీడీవోలు,తహసీల్దారులు, స్పెషలాఫీసర్లు, కూటమి నాయకులు, నియోజకవర్గ స్థాయి అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జ్లు, ప్రభుత్వ అధికారులు, కూటమి అభిమానులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్న మంత్రి నాదెండ్ల

తెనాలి జూన్17(ప్రభాతవార్త): ప్రజా సమస్యలకే ప్రాధాన్యమిస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నుండి మంత్రి మనోహర్ ప్రజల నుండి నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు,వినతులు అవసరాలను మంత్రి నాదెండ్ల దృష్టికి తీసుకొని రాగా,వాటిపై ఆయన వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



ఇస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చిందని సుపరిపాలనలో భాగంగా ప్రజా సమస్యలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చామని అదే విధంగా తెనాలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో అలసత్వం లేకుండా ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. మంత్రి వెంట జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు, కూటమి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిస్సహాయ మృతునికి అంత్యక్రియలు

తెనాలి జూన్17(ప్రభాతవార్త): రైలు ప్రమాదంలో మృతి చెందిన నిస్సహాయ మృతదేహానికి, పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.రైల్వే పోలీసుల కథనం ప్రకారం, హైదరాబాద్ కు చెందిన ఉప్పు వారిబాబు(40),సోమవారం కందుకూరు లోని తన బంధువుల ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రైలులో హైదరాబాద్ వెళుతుం డగా,నిదుబ్రోలు (పొన్నూరు) చుండూరు మధ్యలో, కదులుతున్న రైలు నుండి క్రిందపడి గాయాలపాలై మరణించాడు. విషయం తెలుసు కున్న తెనాలి రైల్వే పోలీసులు



మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల మార్చురీ నందు భద్రపరిచారు. మృతుని వద్ద లభించిన ఆధారాలతో అతని బంధువులకు రైల్వే పోలీసుల సమాచారం అందువగా, బుధవారం వచ్చిన మృతుని కుటుంబీకులు, మృతదేహాన్ని హైదరాబాద్ తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించలేమని తెలుపగా, తెనాలి రైల్వే పోలీసుల సూచనతో పట్టణానికి చెందిన ప్రముఖ సేవా సంస్థ, శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృందం సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను పర్యవేక్షణలో, సేవా సమితి వాహనంలో పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో గల మహాప్రస్థానం స్మశాన వాటిక నందు మృతునికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లెల వాసు, పోతురాజు,సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

వట్టిచెరుకూరు, జూన్ 17, ప్రభాతవార్త: అతిసార వ్యాధితో అప్రమత్తంగా ఉండాలని కాట్రపాడు, వట్టిచెరుకూరు, ముట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎం. దివ్యశ్రీ, డా.సరిత, డా.మానస ప్రియదర్శిని పేర్కొన్నారు. ఆయా పీహెచ్సీ పరిధిలో ఈనెల 16 నుండి 30వ తేదీ వరకు జరిగే అతిసార వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అతిసార వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన అతిసార వ్యాధి నుండి పిల్లలను రక్షించండి అనే



పోస్టర్ ను స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ కె.రాజీవ్ కుమార్, ఎంపీడీవో ఎలీషాబాబు లచే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ సుశీల, పి.హెచ్.ఎన్ లక్ష్మీ కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం కోటేశ్వరి, ఎంపిహెచ్పి లు, ఆశా వర్కర్లు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన నూతక్కి వైసీపీ నేత కొత్తపల్లి మోహన రావు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

తాడేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త మంగళగిరి నియోజకవర్గం నూతక్కి గ్రామానికి చెందిన వైసీపీ నేత కొత్తపల్లి మోహన రావు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన మోరంపూడి గోపాలకృష్ణ, నూతక్కి జనార్ధన రావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, జూకపల్లి మధుబాబు, కే.కోటేశ్వరరావు, జిలుగు రాజు, బి.ఇస్సాకు, నూతక్కి వెంకట రావు, శ్రీనివాసరావు, నూతక్కి కోటేశ్వరరావు టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కండువాలు కప్పి మంత్రి




లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో రెండేళ్లలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని, ప్రతిపక్షం దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల పార్టీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, మంగళగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, నూతక్కి గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లూరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాయి అరెస్టు...సొమ్ము రికవరీ -ఎస్ఐ ప్రసాద్

కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త: దొంగతనం కేసులో నిందితుడిని 48 గంటల్లో అరెస్టు చేసినట్లు ఎస్ ప్రసాద్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం కొల్లిపరకు చెందిన బొల్లిశెట్టి వెంకటశేషారత్నం మంగళవారం రాత్రి తన ఇంటికి తాళం వేసి అదే గ్రామంలో ఉన్న తన అన్న ఇంటికి వెళ్ళింది.బుధవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటికి వేసి ఉన్న తాళం పగలకొట్టి బీరువాలో ఉన్న 5 గ్రాముల బంగారం 25 గ్రాముల వెండి వస్తువులు రూ.10 వేలు నగదు మొత్తం రూ.90 వేలు అపహరణకు గురయ్యాయని గుర్తించింది.వెంటనే కొలిపర




పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసింది.ఈ విషయాన్ని ఎస్ఐ ప్రసాద్ రూరల్ సిఐ నాయబ్‌రసూల్‌కు తెలియజేయగా ఆయన సూచనల మేరకు ఎస్ఐ ప్రసాద్ సిబ్బంది రామకోటేశ్వరరావు,కూర్మారావులు ప్రత్యేక టీమ్‌గా ఏర్పడి అన్ని కోణాల్లో కేసు పరిశీలించారు.బుధవారం ఉదయం కొల్లిపరకు చెందిన షేక్ శేషావలిని నిందితుడిగా గుర్తించి దావులూరు అడ్డరోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి నుండి దొంగిలించిన వస్తువులు..నగదును స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.48 గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకున్న సిబ్బందిని డీఎస్పీ జనార్ధనరావు ప్రతేకంగా అభినందించారు.

## కృత్తిమ కొరత సృష్టించొద్దు..అధిక ధరలకు అమ్మొద్దు

కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త: ఎరువులు కృత్తిమ కొరత సృష్టించొద్దని..అధిక ధరలకు కూడా అమ్మొద్దు అని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్ధ ఎరువుల డీలర్సును హెచ్చరించారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి..వల్లభాపురం..కొల్లిపర..తూములూరు..అత్తోట తదితర గ్రామాల్లో ఎరువుల షాపులను ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులతో కలసి ఆయన తనిఖీ చేసి బిల్లులను..స్టాక్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్ధార్ సిద్ధార్థ మాట్లాడుతూ రైతులు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావా లన్నారు.ఏడిఏ విజయబాబు మాట్లాడుతూ ఎరువుల డీలర్సు నిబంధనలు పాటిస్తూ



అమ్మకాలు జరపాలని చెప్పారు.రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని...ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు.స్టాక్ రిజిష్టరును డీలర్స్ అప్డేట్ చేయాలన్నారు.దుకాణాదారుల నుండి రైతులు ఎరువులు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా బిల్లును తీసుకోవాలని చెప్పారు.తనిఖీలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి,ఏఎస్ఐ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కన్నాచే నూతన ప్రారంభం



సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: నూతన మెడ్ ప్లస్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గుంటూరు పట్టణం నందు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి మెడ్ ప్లస్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కన్నాతోపాటు స్థానిక నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు.

## 'సర్' -2026 ను వినియోగించుకోండి



సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని 20 వ వార్డు (బూత్ నెంబర్ 60) లో ఇంటి, ఇంటికి తిరిగి సర్ 2026 యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించి దానికి అవసరమైన ఫారాలను బి. ఎల్. ఓ రాము ద్వారా కూటమి నాయకుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్. ఓ రాము, 20వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మారేళ్ళ వీరామాంజనేయులు (స్వామి ) నాయకులు బుడగాల సుబ్బారావు, దివ్వెల శ్రీనివాసరావు, దాసరి తిరుపతిరావు, ఒగ్గి సత్యవతి, జోరిగె అంజలి మరియు బీజేపీ నాయకులు ఓరుగంటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖేత్ బచావో అభియాన్‌లో భూసార పరిరక్షణపై అవగాహన

సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ పంటల ఉత్పాదకతను పెంచేందుకు రైతులు సహజ, సేంద్రియ పద్ధతులను అవలంబించాలని అధికారులు సూచించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి గ్రామంలో బుధవారం కేంద్ర సమగ్ర చీడపీడల నిర్వహణ కేంద్రం (సీఐపీఎంసీ), విజయవాడ మరియు ఆత్మ, గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో ‘ఖేత్ బచావో అభియాన్’ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐపీఎంసీ డైరెక్టర్ డా. మనోజ్ పూరి గోస్వామి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించారు. జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్టె పంటలను సాగు చేసి భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బనం పెరిగి నేల సారవంతం అవుతుందని తెలిపారు.ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి. వెంకటేశ్వరరావు ,ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి ,సీఐపీఎంసీ ఏడీఏ వీరయ్య చౌదరి, ఏడీఏ రవిబాబు, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.భూసారాన్ని పెంచండి.. భూమాతను కాపాడండి అని అధికారులు పిలుపునిచ్చారు.




## బ్యాంకుల్లో భద్రత ఎక్కడ..? ఖాతాదారుల డబ్బులకు ఎవరు బాధ్యత..?

సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: సత్తెనపల్లిలోని బ్యాంకుల సేవలు, భద్రతా వ్యవస్థలపై ఖాతాదారుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వరుసగా జరుగుతున్న ఘటనలు బ్యాంకు యాజమాన్యాల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఖాతాదారుల డబ్బులు, బంగారం వంటి విలువైన ఆస్తులకు సరైన భద్రత కల్పించడంలో బ్యాంకులు విఫలమవుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈరోజు సత్తెనపల్లి బస్టాండ్ సమీపంలోని ఓ బ్యాంకులో ఖాతాదారుడు ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన నిడమానూరు అశోక్ వద్ద నుంచి పట్టపగలు రూ.50 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తి అపహరించిన ఘటన కలకలం రేపింది. బ్యాంకు ప్రాంగణంలోనే ఈ ఘటన జరగడం, అక్కడి భద్రతా వ్యవస్థల వైఫల్యంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఘటన సమయంలో బ్యాంకులోని సీసీ కెమెరాలు సక్రమంగా



పనిచేయకపోవడం ఖాతాదారుల్లో మరింత ఆందోళన కలిగిస్తోంది. బ్యాంకుకు వచ్చే ప్రజల భద్రత, వారి లావాదేవీల రక్షణ విషయంలో యాజమాన్యాలు ఎంత మేర శ్రద్ధ చూపుతున్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే సత్తెనపల్లిలో కొన్ని బ్యాంకులకు సంబంధించిన వివిధ సమస్యలపై ఖాతాదారులు ఫిర్యాదులు చేసినప్పటికీ, బాధితులకు సంతృప్తికరమైన పరిష్కారం లభించలేదని ఆరోపణలు ఉన్నాయి. దీంతో బ్యాంకుల సేవలపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతింటోందని ఖాతాదారులు చెబుతున్నారు. ప్రజల సొమ్మును భద్రపరిచే బాధ్యత కలిగిన బ్యాంకులు కనీస భద్రతా ప్రమాణాలను కూడా పాటించకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో తాజా ఘటన మరోసారి చూపించిందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. పనిచేయని సీసీ కెమెరాలు, పర్యవేక్షణ లోపాలు, ఖాతాదారుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. “బ్యాంకులోకి డబ్బులు తీసుకెళ్లినా భద్రత లేదు.. బ్యాంకులో పెట్టిన సొమ్ముకూ రక్షణ లేదు.. సమస్య వస్తే సరైన స్పందన లేదు“ అంటూ ఖాతాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకు యాజమాన్యాలు వెంటనే స్పందించి భద్రతా వ్యవస్థలను పటిష్టం చేయాలని, ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం సత్తెనపల్లిలో బ్యాంకుల సేవలపై అసంతృప్తి, ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది.

## వైకాపా నేత సుధీర్‌భార్గవ్‌రెడ్డికి ఘనస్వాగతం

సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: మన సత్తెనపల్లి మన సుధీరన్న ...కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. భీమవరం గ్రామంలో మన సత్తెనపల్లి మన సుధీరన్న కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని గడప గడపకు వెళ్లి కార్యకర్తలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ కార్యకర్తలకు ధైర్యాన్ని నింపారు, గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమై గ్రామంలో ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని పార్టీ



నాయకులకు తెలియజేశారు. రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతిని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో 'సర్' కార్యక్రమంపై అవగాహన



సత్తెనపల్లి, జూన్ 17, ప్రభాతవార్త: సత్తెనపల్లి 19 వార్డు 61 బూత్‌లో సర్ కార్యక్రమం నిర్వహించారు. బిఎల్ఓ నందిని , బిఎల్ఏ పాపిశెట్టి బాల చంద్ర రావు. కొత్తపేట యూనిట్ ఇంచార్జ్ మామిడి వెంకటేశ్వర రావు, 19 వార్డ్ మాజీ కౌన్సిలర్ అవ్వారు శ్రీనివాసరావు, 61బూత్ ఓటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులపై శ్రద్ధ చూపండి...పురోగతిని తెలపండి

కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెబుతూ వారి పురోగతిపై తల్లిదండ్రులకు తెలపాలని ఎంఈవో ఝాన్సిలత పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని జెముడుబాబు..దావులూరు గ్రామాల్లో ప్రాధమిన పాఠశాలలను ఆమె తనిఖీ చేసి రికార్డులను..హాజరు పట్టీని పరిశీలించారు.తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఝాన్సిలత మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.



## తెనాలిలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలపై వాలుతున్న చెట్టు

తెనాలి మున్సిపాలిటీ జూన్17(ప్రభాతవార్త): పట్టణ పరిధిలోని16వ వార్డు ముత్యంశెట్టి వారి పాలెం, ఆంధ్ర రత్నా రోడ్డులో ప్రమాదం పొంచి ఉంది. లక్ష్మీ ప్రసాద్ అవెన్యూ అపార్ట్‌మెంట్ ఎదురుగా, అదే అపార్ట్‌మెంట్ ముందు ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలపైకి వాలుతూ, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకుతున్నాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ చెట్టు వల్ల ఎదురుగా ఉన్న భవనానికి, విద్యుత్ వ్యవస్థకు ముప్పు ఏర్పడింది. గాలివానకు చెట్టు విరిగి భవనంపై పడితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలకు కొమ్మలు తగలడం వల్ల షార్ట్ సర్క్యూట్ అయ్యి అగ్ని ప్రమాదం జరిగే ప్రమాదం కూడా ఉంది.



ఈ సమస్యపై స్థానికులు ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎవరూ పట్టించుకోలేదని వాపోతున్నారు. “వర్షాకాలం వచ్చేసింది. గాలి బలంగా వీస్తే ఏ క్షణమైనా ప్రమాదం జరగొచ్చు. అధికారులు తక్షణమే స్పందించి చెట్టు కొమ్మలు తొలగించాలి“ అని ఆ ప్రాంత వాసులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# శక్తి టీమ్స్ కు ఎస్పీ దిశానిర్దేశం

గుంటూరు క్రైమ్, జూన్17, ప్రభాతవార్త: జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో మహిళలు, పిల్లల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తూ శక్తి బృందాలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. ఈ సందర్భంగా శక్తి బృందాలతో సమావేశమైన ఎస్పీ, మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం, ఆకతాయిల వేధింపులను నియంత్రించడం, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సమాజంలో, సాంకేతిక రంగంలో వేగంగా వస్తున్న మార్పులను కొందరు పిల్లలు



దుర్వినియోగం చేస్తూ చెడు మార్గాల వైపు వెళ్లే ప్రమాదం ఉందని పేర్కొన్న ఎస్పీ, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ పాఠశాలలు, కళాశాలల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని శక్తి బృందాలకు సూచించారు. అలాగే జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, హాస్టళ్లు, ప్రధాన కూడళ్లను సందర్శించి మహిళలను వేధించే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థినులు మోసగాళ్ల మాయమాటలను నమ్మకుండా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ వర్గాలు, సాంకేతిక వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం రూపొందించిన శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహించి, ఆ యాప్‌ను మహిళల ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో అది ఎలా ఉపయోగపడుతుందో వివరించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా బాలికల కోసం స్వీయ రక్షణ శిక్షణ తరగతులు నిర్వహించి, ఆకతాయిల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో నేర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయవచ్చని, పోలీసులు తక్షణమే స్పందించి అవసరమైన సహాయం అందిస్తారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ శక్తి బృంద సభ్యులు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన వార్డ్ అడ్మిన్ సెక్రటరీ సస్పెన్షన్

గుంటూరు కార్పొరేషన్, జూన్ 17,, ప్రభాతవార్త: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ లో భాగంగా ఎన్నికల విధులను నిర్లక్ష్యం వహించిన 112వ సచివాలయం వార్డ్ అడ్మిన్ సెక్రటరీ కె.హిల్డ ను సస్పెండ్ చేస్తూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి, అదనపు కమీషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బూత్ లెవల్ ఆఫీసరు (బీఎల్వో) గా విధులు కేటాయించినప్పటికీ, ఆర్డర్ కాపీ తీసుకోకుండా, నిధి, బీఎల్వో లాగిన్ అవ్వకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం పై చర్యలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసు రూల్స్ (డి.డి.తి) 1991 లోని రూల్ 8(1) ప్రకారం తేది: 17062026 నుండి తక్షణమే అమల్లోకి వచ్చేలా తాత్కాలిక సస్పెన్షన్, కీలకమైన సర్ విధులకు హాజరు కాకుండా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

## ఏఎన్‌యులో ఇరువురికి పీహెచ్‌డిలు ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్17, ప్రభాతవార్త: వర్సిటీలో ఇద్దరు పరిశోధకులకు పీహెచ్‌డి డిగ్రీలు ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆచార్య



పి.సుధాకర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉమెన్స్ స్టడీస్ విభాగంలో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్ క్యాస్ట్ ఉమెన్ ఇన్ లోకల్ ఎలక్షన్స్: ఎ కేస్ స్టడీ ఆఫ్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఇన్ ఏపి: (2014-24) అనే అంశంపై ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి పర్యవేక్షణలో నలివెలుగు సునీల్‌కుమార్‌కు, బాబూ జగ్జీవన్‌రాం చైర్‌లో ఆచార్య కె.మధుబాబు పర్యవేక్షణలో కాంట్రిబ్యూషన్ ఆఫ్ బాబూ జగ్జీవన్‌రాం ఇన్ ఎవాల్వింగ్ పబ్లిక్ పాలసీ ఫర్ సోషల్ ఇన్‌క్లూషన్ ఇన్ ఇండియా అనే అంశంపై పిడతల అభిషేక్‌కు పీహెచ్‌డిలను వర్సిటీ ప్రదానం చేసింది.

## ఆచార్య పాఠాలు చెప్పకుండానే పరీక్షలట...!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్17, ప్రభాతవార్త: ఏఎన్‌యులో అకడమిక్ వింతలు జరగడం కొత్తేమికాదని అధికారులు మరోకసారి నిరూపించారు. గతంలో పరీక్షలు జరగాలంటే ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం జరిగేవి. అలాగే సిలబస్ పూర్తికాలేదని విద్యార్థులు, అధ్యాపకులు కోరితే వారికి మరికొన్ని రోజులు తరగతులు నిర్వహించి సిలబస్ పూర్తిచేసిన తరువాత పరీక్షలు జరిగేవి. అయితే బియిడి కోర్సులో మాత్రం ఎప్పుడూ వింతలు జరుగుతూనే ఉంటాయి. ఈసారి జరిగిందేంటంటే పాఠాలు చెప్పకుండ పరీక్షలు నిర్వహిస్తామని పరీక్షల షెడ్యూల్ విడుదల చేయడమే. విద్యాసంవత్సరం ప్రారంభంలో బియిడి కోర్సుకు వర్సిటీ అకడమిక్ సెక్షన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్‌లు ఇచ్చిన షెడ్యూల్‌ను ఖరారు చేసి కాలెండర్ విడుదల చేశారు. వారు అనుమతి ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది బియిడి 2వ సెమిస్టర్‌కు ఫిబ్రవరి 16వ తేదీ నుంచి తరగతులు జరుగుతాయి. మేనెల 1వ తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు సమ్మర్ వెకేషన్, జూన్ 11 నుంచి తరగతులు ప్రారంభం, ఏప్రిల్‌లో మొదటి, జూలైలో రెండవ ఇంటర్నల్ నిర్వహణ, జూలై 24న ఆఖరి వర్కింగ్ డేగా నిర్ణయించారు. థియరీ పరీక్షలు జూలై 28నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయని స్పష్టంగా అకడమిక్ షెడ్యూల్ ఇచ్చారు. అంటే నిబంధనల ప్రకారం బియిడి కోర్సుకు 90రోజులు తప్పనిసరిగా తరగతులు జరగాల్సి ఉంది. మరి షెడ్యూల్ ప్రకారం పరీక్షలు జరగాల్సి ఉండగా షెడ్యూల్ కంటే ముందుగానే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కొత్త సిఇగా బాధ్యతలు తీసుకున్న ఎ.వెంకటేశ్వర్లు మంగళవారం పరీక్షలు నోటిఫికేషన్ ఇచ్చారు. ఆయన రివైజ్డ్ పరీక్షల షెడ్యూల్ ప్రకారం ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. 1,2పేపర్‌లకు ఉదయం 10.నుంచి మధ్యాహ్నం 1గం వరకు, 3,4 పేపర్‌లు ఉదయం 10.నుంచి 11.30గం.వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అంటే తరగతులు జరుగకుండానే పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. జూలై 24న ఆఖరి వర్కింగ్ డే అని అకడమిక్ కేలండర్ పేర్కొన్న వర్సిటీ జూన్ 22 నుంచే పరీక్షలు నిర్వహిస్తామనడం ఎంతవరకు సబబు. అకడమిక్ కేలండర్‌ను పట్టించుకోని సంబంధిత అధికారులు డీన్, బిఓస్‌లను అవమానపర్చడంగా భావించవచ్చా!. ఈ పరీక్షల షెడ్యూల్ సిఇ ఇచ్చినదేనా లేక ఎవరైనా బలవంతంగా షెడ్యూల్ ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారా అనేది తెలియాల్సి ఉంది. ఈ నిర్ణయాల వల్ల కొత్త సమస్యలు వస్తాయనే భయం బియిడి విద్యార్థుల్లో నెలకొన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పరీక్షలు జరిగి ఎవరైన పిర్యాదులు చేస్తే ఆ పరీక్షలు రద్దయితే వారి పరిస్థితి ఏంటనే ఆందోళన లేకపోలేదు. ప్రస్తుతం దేశంలో పరీక్షలపై వస్తున్న చర్చలు రాజకీయాలను శాసించేలా ఉంటే ఏఎన్‌యు ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదనే భావన కనిపిస్తుంది. ఏఎన్‌యు పరీక్షలపై వస్తున్న వివిధ కథనాలను సైతం వర్సిటీ పరిగణలోకి తీసుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం.

**ఉన్నత విద్యాశాఖకు పిర్యాదు**

బియిడిలో తరగతులు జరుగకుండ పరీక్షలు నిర్వహిస్తుండటంపై పలువురు విద్యార్థుల పేరెంట్స్ ఉన్నత విద్యామండలికి, ఉన్నత విద్యాశాఖ ఉన్నతాధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిసింది. వారు ఈ పిర్యాదుపై వర్సిటీని వివరణ కోరగా వర్సిటీ తమదారి తమదే అన్నట్లు పరీక్షలు వాయిదావేయడం కుదరదు అని సమాదానం ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

**బియిడి 1వ సెమిస్టర్ ఫలితాలు విడుదల**

ఏఎన్‌యు బియిడి కోర్సు 1వ సెమిస్టర్ ఫలితాలను బుధవారం వర్సిటీ అధికారులంతా కలిసి విడుదల చేయడం గమనార్హం. 6985మంది పరీక్షలు రాయగా వారిలో 5870మంది ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం టెట్‌కు నోటిఫికేషన్ ఇచ్చిన తరుణంలో 4వ సెమిస్టర్ ఫలితాలు ఎప్పుడొస్తాయో అనే అయోమయంలో విద్యార్థులు ఉన్నారు. పరీక్షలు ముగిసి సుమారు రెండు నెలలు కావస్తున్నా అధికారులకు స్పందనలేదనే భావన నెలకొంది.

## ఏఎన్‌యులో 20న యోగా ప్రోగ్రాం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్17, ప్రభాతవార్త: వర్సిటీలో ఈనెల 20న యోగా ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం సర్క్యులర్ జారీ చేశారు. ఉదయం 7గం.లకు ఇండోర్ స్టేడియం, క్రీడా ప్రాంగణం వద్ద ఈ కార్యక్రమం జరుగనుంది. అన్ని కేటగిరిల అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. 21న వర్సిటీలో నీట్ యూజి రీ ఎగ్జామ్ ఉండటంతో 20న యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## జిల్లాలోని ఉన్నత పాఠశాలల లో రోజువారి స్లిప్పు టెస్టులు బదులుగా వీక్లీ టెస్ట్ లు

గుంటూరు విద్య జూన్ 17 ప్రభాతవార్త: గుంటూరు జిల్లాలోని ఉన్నత పాఠశాలలలో మంగళవారం నుండి ప్రారంభించిన రోజువారీ స్లిప్ టెస్ట్ లను ఉపాధ్యాయ సంఘాల రిప్రజెంటేషన్ మేరకు డీ ఈ ఓ వాటిని వీక్లీ టెస్ట్ లు గా మార్చడం జరిగినది. ప్రతి శుక్రవారం ఒక సబ్జెక్టులో వీక్లీ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ శుక్రవారం తెలుగు సబ్జెక్టులో పరీక్ష నిర్వహించాలి. త్వరలో పూర్తి టైం టేబుల్ ప్రకటించడం జరుగుతుంది. ఆలాగే ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు ముందుగా ప్రకటించిన ఫ్రీ ఎఫ్ ఏ1పరీక్షల యొక్క తేదీని పోస్ట్ ఫోన్ చేయడమైనది. ఫ్రీ ఎఫ్ ఏ1 పరీక్షల టైం టేబుల్ ను త్వరలోనే ప్రకటించడం జరుగుతుంది. ప్రధానోపాధ్యాయులు ఈ మార్పులను మీ మీ పాఠశాలలలోని ఉపాధ్యాయులు అందరికీ తెలియ చేయ వలసినదిగా సెక్రటరీ, డీ సీ ఈ బి, గుంటూరు వారు పేర్కొన్నారు.

# గుంటూరు వార్త

## విద్యుత్,డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి:మంత్రి అనగాని

రేపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:రేపల్లె నియోజకవర్గంలో విద్యుత్,డ్రైనేజీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయా శాఖల అధికారులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు. రేపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ మురుగునీటి





పారుదల వ్యవస్థ, విద్యుత్ సదుపాయాల పట్ల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సకాలంలో అభివృద్ధి పనులను పూర్తిచేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యశాఖ అధికారులకు మంత్రి అనగాని సూచించారు. అదే విధంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని మంత్రి అనగాని సూచించారు. రేపల్లె నియోజకవర్గంలోని ప్రజలకు సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని రేపల్లె మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు.

**రైతుల సంక్షేమానికి చర్యలు..** రైతుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని మంత్రి అనగాని వెల్లడించారు. రేపల్లె మహిలా రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం ద్వారా స్వల్ప ధరకు రేపల్లె మండలంలో దుక్కులు దున్నడానికి రైతుల కోసం ఎస్ఇఆర్‌పి డిపార్ట్‌మెంట్ నుండి ట్రాక్టర్‌ను ఇప్పించడం జరిగిందని అనగాని సత్ య్రప్రసాద్ వివరించారు. ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకుని ఈ ట్రాక్టర్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతుకు ఏపీఏ ఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు ఇవ్వాలి

వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), జూన్ 17, ప్రభాతవార్త : రైతులకు ఏపీఏ ఐఎంఎస్ యాప్ ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలని గుంటూరు వ్యవసాయశాఖ ఏడిఏ మోహన్ రావు పేర్కొన్నారు. ప్రత్తిపాడు మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో బుధవారం రైతులకు ఏపీఏ ఐఎంఎస్ 2.వీ యాప్ ద్వారా ఎరువుల సరఫరాపై మండల, గ్రామ స్థాయి టాస్కోఫ్టర్స్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ., గుంటూరు వారు, మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం గారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోదూరు శివ పార్వతి గారు, మండల రెవిన్యూ అధికారి గారు మరియు సబ్ ఇన్స్పెక్టర్ గారు పాలుగొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడిఏ పాల్గొని మాట్లాడుతూ..రైతులకు యూరియా, డిఏపి, తదితర ఎరువుల కొరత ఎట్టి పరిస్థితులోనూ రాకుండా మండల, గ్రామ స్థాయి టాస్కోఫ్టర్స్ సిబ్బందికి శిక్షణా ఇచ్చి, టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వివరించారు. ఎరువుల నిల్వలు, పంపిణీ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షిస్తూ అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నంపై కఠిన చర్యలు తీసుకుంటామని




హెచ్చరించారు. ఎరువులు అందలేదని రైతుల నుండి ఫిర్యాదు వస్తే సంబంధిత గ్రామస్థాయి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెవిన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సమావేశాలు నిర్వహించి రైతులకు యూరియా సక్రమ పంపిణీకి చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్నినో ప్రభావం రైతులపై పడకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, నీటి వినియోగ సామర్థ్య పెంపు, రైతులకు సాంకేతిక సలహాలు అందించే చర్యలను వేగవంతం చేయాలని, ప్రకృతి వ్యవసాయం చేపట్టడం వలన వాతావరణ ప్రభావానికి తట్టుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పంట పెట్టుబడి ఖర్చు తగ్గించి, రైతు ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు ఆచార్య యన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి కృషి చేస్తామన్నారు. సంప్రదాయ పంటలతో పాటు అధిక లాభదాయక పంటలు, విలువ ఆధారిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో షేక్ బేగం, అన్ని గ్రామాల ఫర్టిలైజర్ డీలర్లు, వీఆర్‌ఓలు, మహిళ పోలీసులు, మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామాంజనేయులు

వట్టిచెరుకూరు, జూన్ 17, ప్రభాతవార్త : ప్రతిపాడు మండలం తిక్కిరెడ్డిపాలెం గ్రామం శ్రీ కోదండ రామస్వామి కళ్యాణ మండపంలో రెండేళ్ల నమ్మకంఅభివృద్ధి, సంక్షేమం నియోజకవర్గ స్థాయి విజయోత్సవ సభలో రూ.27.74 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 39 మంది లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం పట్ల అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తూ



అవసరమైన వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రాజకీయాలు, పార్టీ భేదాలు అడ్డుకావని, సహాయం కోరిన ప్రతి అర్హుడికి సీఎం సహాయనిధి అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. గత పాలకుల కాలంలో సహాయ నిధుల కోసం దళారీ వ్యవస్థ రాజ్యమేలిందని, చెక్కులు పొందాలంటే ప్రజలు డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేదని విమర్శించారు.

## నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన



మంగళగిరి, జూన్ 17, ప్రభాతవార్త విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషితో మంగళగిరి నియోజకవర్గ రూపురేఖలు శరవేగంగా మారుతున్నాయి. మంగళగిరి ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నిడమర్రు రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) నిర్మాణానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి మంత్రి నారా



లోకేష్ శంకుస్థాపన చేశారు. నంబూరుమంగళగిరి సెక్షన్ మార్గంలో మంగళగిరినిడమర్రు మార్గంలో 14వ నెంబర్ రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు స్థానంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ) నిర్మాణ పనులకు ఈ ఉదయం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మంగళగిరినిడమర్రు రోడ్డు వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్, ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ లకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనస్వాగతం పలికారు.

## విజయవాడ లాకప్ డెత్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి: కమల్ సైదా

అచ్చంపేట జూన్ 17 (ప్రభాతవార్త): అచ్చంపేట టౌన్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కమల్ సైదా విజయవాడలో జరిగిన లాకప్ డెత్ ఘటనతో పాటు అనంతరం మృతదేహాన్ని దహనం చేసిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఒక వ్యక్తిపై ఎన్ని ఆరోపణలు లేదా కేసులు ఉన్నప్పటికీ చట్ట ప్రకారం విచారణ జరిపి కోర్టు ద్వారా శిక్ష విధించాల్సిందేనని, పోలీసులే చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని



అమానుషంగా వ్యవహరించడం పూర్తిగా మానవ హక్కుల ఉల్లంఘన అని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం అత్యంత ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటన ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పోలీసు వ్యవస్థ పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. విజయవాడలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల దాష్టీకానికి అద్దం పడుతున్న పరిస్థితిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా, సమగ్రంగా విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కమల్ సైదా డిమాండ్ చేశారు. లేదంటే ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తక్షణమే రాజీనామా చేయాలని ఆయన కోరారు.

## పెదనందిపాడు కాకుమాను మండలాల రైతు సంఘం మహాసభ జయప్రదం చేయాలని రైతు సంఘం పిలుపు.

పెదనందిపాడు జూన్ 17 (ప్రభాతవార్త) 18 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరగనున్న పెదనందిపాడు, కాకుమాను మండలాల రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు కోరారు. బుధవారం పెదనందిపాడు, కాకుమాను మండలాలలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నల్లమోతు రాజేంద్ర తో కలిసి నాగులపాడు, పెదనందిపాడు, వరగాని, పుసులూరు, కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కాకుమాను గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనునిత్యం రైతుల పక్షాన పనిచేస్తుందని, జిల్లాలోనూ, స్థానికంగా రైతాంగ సమస్యలపై వివిధ రూపాలలో ఆందోళనలు, ఉద్యమాలు చేపడుతూ ఉన్నామని తెలిపారు. కనీస మద్దతు ధరల చట్టం తేవాలని, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు కొనాలని, గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నల్లమడ వాగు ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని, రైతు సేవా కేంద్రాలలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సబ్సిడీతో అందజేయాలని, కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్ల అమలు కోసం రైతు సంఘం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రేపు జరగబోయే మండల మహాసభకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. రైతాంగ సమస్యలు పరిష్కార మార్గాలు. స్థానిక రైతాంగ సమస్యలు ఎజెండాగా జరిగే ఈ కార్యక్రమంలో రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఇన్ సర్వీస్ టీచర్లుకు ఆర్టీఈ చట్ట సవరణ చేయాలి

గుంటూరు విద్య జూన్ 17 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 జిల్లా సబ్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయం నగరం పాలెం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మేకల సుబ్బారావు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నరసింహారావు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు దరిమిలా ఆర్టీఈ చట్టంలోని షెడ్యూలు 23(2) సవరణ చేయడం తప్ప మరో మార్గం లేదని ఆ దిశగా రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ అధికారంలో ఉన్న కూటమి సర్కారు చర్యలు తీసుకోవాలనికోరారు.

నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై కొత్త ఉత్సాహంతో పాఠశాలల్లో విద్యాబోధనలో నిమగ్నం అవ్వాల్సిన తరుణంలో రాష్ట్రంలో సుమారు లక్ష మంది దేశవ్యాప్తంగా సుమారు 34 లక్షల మంది ఉపాధ్యాయులు టెట్ విషయంలో తీవ్ర ఆందోళనలో ఉన్నారని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన వారందరూ పూర్తి అర్హతలు కలిగి ఉండి డిఎస్సీ ద్వారా జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించినారు. సుమారు 20 నుండి 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో సేవలు అందిస్తూ ఆర్టవో చట్టం అమల్లోకి రాకపూర్వమే ఉద్యోగాలలో చేరిన ఉపాధ్యాయులుకు న్యాయం చేయాలనీ కోరారు. జిల్లా అధ్యక్షుడు మేకల సుబ్బారావు మాట్లాడుతూ టెట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ ద్వారా రాష్ట్రంలోనూ దేశంలోనూ తీవ్ర ఆందోళనలో ఉన్న లక్షలాదిమంది ఉపాధ్యాయుల కు అండగా నిలబడాలనీ కోరినారు. అదేవిధంగా 12వ పిఆర్సి విషయంలో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నివారించి వెంటనే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30 ఇంటీరియర్ రిలీఫ్ ప్రకటించాలని పెండింగ్ బకాయిలు పెండింగ్ డిఏలు చెల్లించాలని కేంద్ర మెమో నెంబర్ 57ను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఏపీటీఎఫ్ గాను ఉమ్మడి మరియుఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేకల సుబ్బారావు, కె. నరసింహారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.మంజులదేవి, జిల్లా అదనపు కార్యదర్శి ఓ.నాగార్జున, జిల్లా పూర్వాధ్యక్షులు జి వేళాంగణి రాజు, నగర గౌరవాధ్యక్షులు జె. విజయానంద్, నగర అధ్యక్షులు కావటి రవి బాబు, నగర ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని రూపాన్ని ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకునేదే లేదు

గుంటూరు విద్య జూన్ 17 ప్రభాతవార్త : విమర్శల పేరుతో మహిళల వ్యక్తిత్వాన్ని రూపాన్ని ఆత్మ గౌరవాన్ని కించపరిస్తే చూస్తూ ఊరుకునేదే లేదని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంట్ర శివమ్మ మాదిగ హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత పై గుడివాడ అమర్ నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యల పై శివమ్మ మాదిగ



స్పందించారు. గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వంగలపూడి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఒక నీతిమాలిన చర్య అని, వైసీపీ నాయకులు మహిళలను ఒక ఆట బొమ్మలాగా చూస్తున్నారా అని మండిపడ్డారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. FAMILY COURT JUDGE R.R. DISTRICTAT L.B. NAGAR
F.C.O.P.NO. 318 OF 2025

**Between:-**
Smt. Kunchakarra Indira Jyothi W/o. Kranthi Kumar, Aged about 45 years, Occ: Government Teacher, R/o. F.No. G-1, Kiran Residency, Buddanagar, Peerzadiguda Uppal, Medichal-Malkajgiri District ....Petitioner

AND

Kunchkarra Kranthi Kumar S/o. Sujanarao, Aged about 47 years, Occ: Private Job, R/o.H.No. 8-19-87, Magaldas nagar, 1st line, Guntur Andhra-Pradesh state- ....Respondent

The above case has been filed by the petitioner herein seeking Restitution of conjugal rights in **F.C.O.P. No. 318 of 2025** against the respondent and is pending before the above-said Court. It has been ordered that summons be served on the respondent by way of substituted service. The F.C.O.P. is posted to **27-07-2026** for the appearance of the respondent. Hence, the respondent is hereby called upon to appear either **in person or through counsel** before the said Court on **27-07-2026 at 10:30 A.M.**, and to file objections, if any, failing which the matter shall be heard and decided ex parte, in accordance with law.

**(By order of the Hon'ble court)**
**Sd/- M/s Mukesh kumar Dubey, Nagaraju.K, S. Rajashekar Reddy,**
Advocates,
R/o. H.No. B-126, Huda Colony, phase-I, Vanasthalipuram, R.R.District-70.
**Cell :9666833937**

